# Telephone conversation between President of India and President of Turkmenistan

October 15, 2020

# భారత్ రాష్ట్రపతి మరియు తుర్క్మెనిస్థాన్ అధ్యక్షుడు మధ్య టెలిఫోన్ సంభాషణ

అక్టోబర్ 15, 2020

తుర్క్మెనిస్థాన్ అధ్యక్షుడు గౌరవనీయ శ్రీ గుర్బాంగులీ బెర్డిముహామెడోవ్ నుంచి ఈరోజు (అక్టోబర్ 15, 2020) భారత్ రాష్ట్రపతి శ్రీ రామ్‌నాథ్ కోవింద్ టెలిఫోన్ కాల్ అందుకున్నారు.

చరిత్రాత్మక మరియు నాగరికత అనుసంధానాల తోడ్పాటుతో ఇరు దేశాల మధ్య నెలకొన్న ఆత్మీయమైన అలాగే స్నేహపూర్వకమైన సంబంధాలను ఇరు నేతలు గుర్తుచేసుకున్నారు.

వాణిజ్య మరియు ఆర్థిక రంగాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయని ఇరు నేతలు అంగీకరించారు అలాగే ప్రధానంగా ఔషధ రంగంలో భారత్ మరియు తుర్క్మెన్ కంపెనీల మధ్య ఉమ్మడి భాగస్వామ్యం విజయాన్ని వారు ప్రస్తావించారు.

తుర్క్మెనిస్థాన్ అధ్యక్షుడు టెలిఫోన్ కాల్ చేయడం పట్ల అలాగే భారత్‌తో ద్వైపాక్షిక సంబంధాల పటిష్టత కోసం వ్యక్తిగతంగా ఆయన చూపుతున్న నిబద్ధతకు రాష్ట్రపతి ధన్యవాదాలు తెలియజేశారు.

**న్యూఢిల్లీ**
**అక్టోబర్ 15, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.